విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగ్లవారం 21,ఫిబ్రవరి 2023

పేదల కడుపు కొట్టొద్దు

విశాలాంధ్ర- కొలిమిగుండ్ల : ప్రభుత్వం త్వరలో చేపట్టనున్న భూ పంపిణీని

అడ్డుకునేలా బనగానపల్లి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ వేయడంపై ప్రజా సంఘాల నేతలు మండిపడ్డారు. పేదల కడుపు కొట్టొద్దు అంటూ భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఆయా గ్రామాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రవర్ణ పేదలు తరలివచ్చి నిరసనను వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, వాల్మీక సంఘాలు, హెూలియా దాసరి,వడ్డెర సంఘం,మాల మహానాడు, తదితర బడుగు బలహీన వర్గాల సంఘాల ఆధ్వర్యంలో భూ పంపిణీకి వ్యతిరేకంగా హైకోర్టులో వేసిన పిటిషన్ వెనక్కి తీసుకోవాలని కోరుతూ మహాజనుల ధర్నా నిర్వహించారు. జడ్పీ ఉన్నత పాఠశాల నుండి పోలీస్ స్టేషన్ ఎస్బిఐ ఆర్టీసీ బస్టాండు లైబ్రరీ మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించి అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. పేదలకు అండగా నిలవాల్సిన బీసీ కార్పొరేట్ శక్తులకు అండగా ఉండడం మానుకోవాలన్నారు. ఇప్పటికైనా భూమిలేని నిరుపేదలకు అండగా ఉండి భూ పంపిణీకి వ్యతిరేకంగా హైకోర్టులో వేసిన పిటీషన్ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తాసిల్దార్ ధోని ఆల్ఫ్రెడ్ కు వారు వినతి పత్రం అందజేశారు. మహా ధర్నాలో ఎమ్మార్పీఎస్ నాయకులు నాగేశ్వరరావు మాదిగ, వాల్మీకి సంఘం నాయకులు నర్సింహులు, ఇతర సంఘాల నాయకులు సోమయ్య, దాసరి ఆంజనేయులు, వెంకటేశు, సురేష్,ఓబులేసు, రమణ, వెంకట్ రాముడు, భాష, శ్రీనివాసులు, రామంజి, వడ్డే రాముడు,శ్రీను,రాముడు, లక్ష్మీదేవి, సుంకమ్మ, నరసమ్మ పాల్గొన్నారు.

పట్టణంలో పైపై మెరుగులతో విద్యుద్దీపాలు

- పారిశుద్ధ్యం లోపంతో దోమలు
- ఇదేమి ఖర్మ నంద్యాలకు
- మాజీ మంత్రి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే భూమా

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణం సుందరీకరణ పేరుతో లక్షలు ఖర్చు చేస్తున్న వైసిపి ప్రభుత్వం పారిశుద్ధ్య పనులకు మంగళం పాడటంతో పట్టణంలో దోమలు స్వైర్య విహారం చేస్తూ ప్రజలు అనారోగ్యం పాలవతున్నారని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి ఫరూఖ్, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి దుయ్యబట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం అధిష్టానం పిలుపు మేరకు నిర్వహిస్తున్న ఇదేమి కర్మ లో భాగంగా నంద్యాల పట్టణం 29వార్డు బొగ్గు లైన్ ప్రాంతాల్లో నంద్యాల టిడిపి ఇంఛార్జి భూమా అదెర్యంలో ఇదేమి కర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి ఫరూఖ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నటుడు, టిడిపి నేత నందమూరి తారకరత్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భూమా ఫరూఖ్ లు వార్డులో ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నామని ఇళ్ళ పట్టాలు, ఇళ్ల నిర్మాణం అంతా బూటకమని, తాగు నీరు లేక ఇబ్బందులు పడుటున్నట్లు ప్రజలు నేతల దృష్టికి తెచ్చారు.అనంతరం నేతలు ఫరూఖ్, భూమాలు మాట్లాడుతూ 4ఏళ్లలో బటన్ పేరుతో రాష్ట్రాన్ని వైసిపి ప్రభుత్వం దివాలా తీసిందదన్నరు. పైసా డబ్బులు లేక ప్రజలకు కనీస సౌకర్యాలు కరువై ప్రజల జీవన ప్రమాణాలు దిగజారి పోయాయన్నారు. విసిగి వేసారిన ప్రజలు మరో ఏడాది ఎప్పుడు వస్తుందా ఈ వైసిపి పీడ ఎప్పుడు విరగడవుతుందా అని ఎదురు చూస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో సైకో పాలన పాయి సైకిల్ రావాలంటే ప్రతి కార్యకర్త, నేతలు పట్టుదలతో కృషి చెయ్యాలని ఫరూఖ్ భూమా పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మజుల సుబ్బరాయుడు, టిడిపి నేతలు ఖలీల్, కొండారెడ్డి, వలీ, బాస్కర రెడ్డి, రామిరెడ్డి, బాస్కర రెడ్డి, చలపతి, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కుంగిపోయిన కట్టలను సందర్శించిన గౌరు దంపతులు

విశాలాంధ్ర -పాణ్యం : మండల పరిధిలోని గోరుకల్లు జలాశయం లో భారీగా కట్టలు కుంగిపోయి,కోతకు గురవుతున్న కట్ట

భాగలను పాణ్యం టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ గౌరు చరిత రెడ్డి ,నంద్యాల పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు వెంకట రెడ్డి దంపతులు సోమవారం పరిశీలించారు. సోమవారం గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూపెద్ద గుంతలతో ప్రమాదంగా గౌరుకల్లు జలాశయం కట్ట మారిందని, గౌరుకల్లు కట్ట ఎప్పుడు తెగుతుందో అని స్థానిక గ్రామ ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారన్నారు.గౌరుకల్లు జలాశయం పూర్తిస్థాయి నీటి సమర్థం 12.44 టీఎంసీలు కాగా ,ప్రస్తుతం 9 టీఎంసీల నీరు ఉందన్నారు.కర్నూలు,కడప, చిత్తూరు,జిల్లాలకు త్రాగు కి సాగుకి గౌరుకల్లు జలాశయం నీరు ఉపయోగపడుతున్నాయన్నారు. టీడీపీ ప్రభుత్వం లో జలాశయం పనులు పూర్తి చేయడం జరిగింది 10 శాతం పనులు పూర్తికానప్పటికీ వైసీపీ ప్రభుత్వం లో కొంత మిగిలిన పనులు కూడా చేయలేక పోవడం నిజంగా దారుణం అని,ఈ కట్ట తెగుతే గోరుకల్లు మరి చాలా గ్రామాలు ముంపుకు గురవుతాయి అని మండిపడ్డారు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరగా అధికారులు మరమ్మత్తులు జరపాలని డిమాండ్ చేశారు.గౌరు వెంకటరెడ్డి మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వం లో 90 శాతం పనులు పూర్తి అయ్యాయి అని,మిగిలిన పనులకు ఈ ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేకపోవడం సిగ్గు చేటన్నారు.వర్షా కాలం లో కట్ట తెగితే చుట్టూ ప్రక్కల గౌరుకల్లు గ్రామం తో పాటు చాలా గ్రామాలు ముంపు కు గురువుతయి అని,ప్రస్తుత ఎమ్మెల్యే ఉండి ఇక్కడ ఎం ఉపయోగం అని,దేనికి ఉపయోగం అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు,మాజీ మంత్రి వర్యులు ఎమ్మెల్సీ యన్ ఎండీ ఫరూక్ ,పాణ్యం, గడివేముల మండలల టీడీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీ అభిమానులు,స్థానిక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మహాశివరాత్రి పూర్ణాహుతి

విశాలాంధ్ర -శ్రీశైలం: శ్రీశైల మహా క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో

భాగంగా సోమవారం నాడు బ్రహ్మోత్సవాల పూర్ణాహుతి కార్యక్రమాన్ని ఆలయ అర్చక వేద పండితులు ఆగమ శాస్త్రం నుసారంగా నిర్వహించారు మంగళకర ద్రవ్యాలైన పూర్ణహతీ ద్రవ్యాలను అగ్నిగుండానికి ఆహుతిగా సమర్పించి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల పూర్ణహుతి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు చండీశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి వసంతోత్సవం అవాబృతం కార్యక్రమాలను నిర్వహించారు సాయంకాల పూజల్లో భాగంగా ధ్వజవరోహణ సదస్యం నాగవల్లి కార్యక్రమాలను నిర్వహించారు మంగళవారం నాడు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు అనంతరం సాయంత్రం అశ్వ వాహన సేవ పుష్పోత్సవం శయనొత్సవంతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

జిల్లాలో పర్యటించనున్న ఎపి ప్రెస్ అకాడమీ చైర్మన్

విశాలాంధ్ర - నంద్యాల : ఈ నెల 21, 22 తేదీలలో ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు నంద్యాల జిల్లాలో పర్యటిస్తారని ప్రెస్ అకాడమీ సెక్రెటరీ బాలగంగాధర తిలక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు శ్రీ రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాల గెస్ట్ హౌస్ కు చేరుకుంటారు. అనంతరం 3-30 గంటలకు అక్కడ నుండి బయలుదేరి మహానంది పుణ్యక్షేత్రానికి చేరుకొని స్వామి అమ్మవార్లను దర్శించుకుంటారు. తిరిగి సాయంత్రం 5 గంటలకు గెస్ట్ హౌస్ కు చేరుకొని సీనియర్ జర్నలిస్టులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని రాత్రికి అక్కడ బస చేస్తారు. ఈనెల 22వ తేదీ ఉదయం 10 గంటలకు ఎస్బిఐ కాలనీలోని శ్రీ రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలలో జర్నలిస్ట్ డిపార్ట్మెంట్ కోర్సు, జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్లో సర్టిఫికేట్ కోర్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొంటారన్నారు. జర్నలిజం ప్రాథమిక సూత్రాలు, ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధిలో మీడియా పాత్రపై సెమినార్ నిర్వహిస్తారని సెక్రెటరీ తెలిపారు. ఈ సెమినార్లో గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్ చైర్మన్ పి.దస్తగిరిరెడ్డి, రామకృష్ణ డిగ్రీ,పీజీ కళాశాలల అధినేత రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొంటారని ప్రెస్ సెక్రెటరీ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తల్లి బిడ్డ

విశాలాంధ్ర -ఆత్మకూరు టౌన్ : ఆత్మకూరు రోలపెంట ఘాట్ రోడ్డులో ఆదివారం పాములపాడు మండలంలోని ఇసుకల గ్రామానికి చెందిన భార్యాభర్తలిద్దరూ మార్కాపురానికి వెళ్తుండగా రోడ్డు ప్రమాదం జరిగింది. ఆ ప్రమాదంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి క్రింద పడడంతో అక్కడ అక్కడే మహిళా మృతి చెందడం జరిగింది. చిన్నారి తీవ్ర గాయాలతో ఇబ్బందులు పడుదుతున్నాంతో తండ్రి ఘాట్ రోడ్డులో ఆదుకోవాలని వాహనాలను వేడుకున్న రోదించిన ఎవరు ఆపలేదు. అటుగా వెళుతున్న ఎమ్మిగనూరు విలేకరి శ్రీనివాస్ నాయుడు స్పందించి తన వాహనాన్ని ఆపి గాయాలకు గురైన పాపను, మృతి చెందిన మహిళను, ఆమె భర్తను వాహనం ఎక్కించుకొని ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకొని రావడం జరిగింది. అప్పటికే మహిళా మృతి చెందడం జరిగింది. పాపకు తీవ్ర గాయాలు కావడంతో త్వరగా ఆసుపత్రికి తీసుకొని వచ్చినట్లయితే పాప బ్రతికేదని ఎవరు స్పందించకపోవడం వలన పాప మరణించడం జరిగింది. ఎమ్మిగనూరు విలేకరి శ్రీనివాస్ నాయుడు స్పందించి ఆసుపత్రికి తీసుకొని రావడంతో పలువురు ఆయనకు ప్రశంసలు కురిపించారు.

21,22 బానుమక్కల పెద్దమ్మ జాతర

విశాలాంధ్ర - బనగానపల్లి: నేడు రేపు బనగానపల్లె మండలం భానుముక్కల పెద్దమ్మ జాతర నిర్వహిస్తున్నట్లు భానుముక్కల గ్రామ రైతు సంఘం నాయకులు గ్రామ పెద్దలు తెలిపారు. 10 సంవత్సరాల అనంతరం ఈ జాతర నిర్వహిస్తుండడంతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెద్దమ్మ జాతర నిర్వహించడం వల్ల గ్రామం చల్లగా ఉంటూ, అంటువ్యాధుల నుండి రక్షిస్తూ, పంటలను పచ్చగా ఉండేలా చూస్తూ గ్రామాన్ని రక్షిస్తుందని నమ్మకం తెలి పారు. బనగానపల్లె సీఐ సుబ్బరాయుడు, ఎస్సై రామిరెడ్డి ఆధ్వర్యంలో ఎలాం టి అవాంఛనీయ సంఘటన జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

22న మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈనెల 22న బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సుబ్బారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మండల పరిషత్ అధ్యక్షులు గజ్జల రాఘవేంద్రరెడ్డి అధ్యక్షతన జరిగే ఈ మండల సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల ప్రగతిపై ప్రభుత్వ అధికారులతో జరిగే ఈ సమావేశానికి అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు, మండల కో ఆప్షన్ సభ్యులు హాజరు కావాలన్నారు.

పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

విశాలాంధ్ర - చాగలమర్రి : మార్చి 13న జరగనున్న పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల,ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికలకు 3 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తహసీల్దారు విజయ్ కుమార్ తెలియజేసారు. సోమవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ కోసం ఒకటి పట్టభద్రుల ఎమ్మెల్సీ కోసం రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు. మండల వ్యాప్తంగా 1477 మంది పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లు,114 మంది ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు ఉన్నారని తెలియజేసారు.

టీడీపీ కార్యకర్తలను పరామర్శ

విశాలాంధ్ర - బనగానపల్లె: పట్టణానికి చెందిన మంచాల తులసిరెడ్డి ,సయ్యద్ అబ్బాస్ అలీ అనారోగ్యంకు చికిత్స జరగడంతో, ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటుండగా బనగానపల్లి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి, సతీమణి బీసీ ఇందిరమ్మ మరియు కాట్ రెడ్డి మల్లికార్జున్ రెడ్డి వెళ్లి పరామర్శించారి. వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడం జరిగింది.

సమస్యలపై పోరాడి సాధించే వారిని గెలిపించండి

విశాలాంధ్ర - నంద్యాల : ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ఉపాధ్యాయుల ఆత్మ గౌరవానికి ప్రతీక అని అందుకే ఉపాధ్యాయ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, పట్టభద్రుల అభ్యర్థి పోతుల నాగరాజులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆలోచించి ఉపాధ్యాయ సంఘం నాయకులను, ఉద్యమకారులను ఎమ్మెల్సీలుగా ఎన్నుకోవాలని జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫకృద్దీన్, సీపీఐ మండల కార్యదర్శి. ఏ.సుబ్బారాయుడు, ఇన్సాఫ్ నాయకులు మధుబా షాలు పిలుపుచ్చారు. సోమవారం మండలంలోని కానాల, హైస్కూల్ కొట్టాల, పాండురంగాపురం,చాపిరేవుల,క్రాంతినగర్ గ్రామాలలోని జిల్లా పరిషత్ స్కూలు, ఎలిమెంటరీ స్కూల్లు, మోడల్ స్కూల్లలో ఉపాధ్యాయు లను కలిసి అభ్యర్థిస్తూ ఎమ్మెల్సీ అభ్యర్థుల కోసం ప్రచారం నిర్వహించడం జరిగింది.

విశాలాంధ్ర - వెలుగోడు : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజు గెలుపు కోసం ప్రజా సంఘాల నాయకులు సోమవారం వెలుగోడు మండలం లో ప్రచారం నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రామదాసు, మండల అధ్యక్షులు వాదం నాగమోహన్, నాయకులు షేక్ ఖాదర్ వలీ, బి రహంతుల్లా రేగడ గూడూరు, వేల్పనూరు గ్రామాల్లోని జిల్లా పరిషత్ హై స్కూలు, సచివాలయాలు, బ్యాంకులు, హాస్పిటల్లో పోతుల నాగరాజు గారి గెలుపు కోసం కరపత్రాలు పంపిణీ చేసి డాక్టర్ పోతుల నాగరాజు గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వారన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రజల కోసం,ప్రజల హక్కుల కోసం, ప్రజలపై వేసే బారాల కోసం మాట్లాడే వ్యక్తినాగరాజు గారు అన్నారు. నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు ఉద్యమాలు చేస్తున్నటువంటి పోతుల నాగరాజు కు మేధావులు, పట్టభద్రులు, ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజుకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్.స్వాములు, విద్యార్థి ఉద్యమ నాయకులు ప్రసాద్ యాదవ్ ఉద్యోగులను పట్టభద్రులను కోరారు.కొత్తపల్లి మండలం లోని ఎర్ర మటం,పాతమాడుగుల,ముసలమడుగు,గ్రామాలలో ప్రచారం నిర్వహించారు.

విద్యార్థులకు నైతిక విలువలు ముఖ్యం

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల శ్రీరామకృష్ణ డిగ్రీ ,పీజీ కళాశాల నందు

సోమవారం నాడు నైతిక విలువలు, వృత్తి ధర్మాల గురించి చర్చా సమూహం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కళాశాల చైర్మన్ జి.రామకృష్ణరెడ్డి, కళాశాల డా.హేమంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యమానికి ముఖ్య అతిథులుగా కళాశాల చైర్మన్ జి. రామకృష్ణ రెడ్డి, జనరల్ సర్జన్ డా. గెలివి సహదేవుడు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటి కాలం విద్యార్థులకు నైతిక విలువలు తగ్గిపోయాయని,మానవుని యొక్క వృత్తి ధర్మాలు క్రమంగా మర్చిపోతున్నారని తెలిపారు.సమయం అనేది మనకు దక్కిన మంచి అవకాశమని, దాన్ని ప్రతి ఒక్కరూ వృధా చేయకుండా సద్వినియోగ పరుచుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆడవాళ్ళను ఎలా గౌరవించాలి అని కూడా తెలిపారు. పెద్దలు వారి అనుభవంతో మంచి మాటలు చెబుతారు, వాటినీ మనం చులకనగా చూడకూడదని వారు చెప్పే మాటలు విని ముందుకు సాగాలని తెలిపారు.

ఆర్జెడి ప్రతాప్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-నందికొట్కూరు : ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి వత్తాసు

పలుకుతున్న ఆర్ జె డి ప్రతాపరెడ్డిని సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మహానంది అన్నారు.సోమవారం నందికొట్కూరు పట్టణంలోని నంద్యాల రహదారిపై విద్యార్థులతో కలిసి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాశాఖ కడప ఆర్జెడి ప్రతాపరెడ్డి ఆగడాలు క్రమేపీ మితిమీరి పోతున్నాయని ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా బరితెగించి తాను అధికారి అనే విషయాన్ని మరిచి ఏకంగా రాజకీయ నేతగా మారిపోవడం జరిగిందన్నారు. ఏఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షులు వీరేంద్ర, వినోదు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పదవి కేటాయించడం పట్ల హర్షం

విశాలాంధ్ర - పాములపాడు : వడ్డెర సామాజిక వర్గానికి చెందిన చంద్రగిరి ఏసురత్నంకు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ పదవి కేటాయించడం పట్ల ఆంధ్రప్రదేశ్ వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఓర్సు.రామసుబ్బయ్య హర్షం వ్యక్తం చేశారు .మండల కేంద్రమైన పాములపాడులో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర చరిత్రలో ఏ పార్టీ వడ్డెరులను చట్టసభల్లోకి తీసుకోలేదని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వడ్డెరులను గుర్తించి ఎమ్మెల్సీ పదవి కేటాయించినందున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.మండల కోఆప్షన్ మెంబరు ముర్తుజాఅలీ,వైసీపీనాయకులు శివలింగం, పీఎంసీ చైర్మన్ షేక్షావలీ, జంబులయ్య,సుంకన్న,మగ్బూల్ బాష పాల్గొన్నారు.

అభివృద్ధి తెలుగుదేశం తోనే సాధ్యం

విశాలాంధ్ర -అవుకు : సంక్షేమం అభివృద్ధి తెలుగుదేశం తోనే సాధ్యం అని మండల తెలుగుదేశం యువ నాయకులు ఉగ్రసేనారెడ్డి, కాట్రెడ్డి మల్లికార్జున్ రెడ్డి లు అన్నారు. బనగానపల్లె మాజీ శాసనసభ్యులు బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని వేములపాడు గ్రామంలో సోమవారం ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉగ్రసేనారెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్ రాష్ట్రాన్ని రావణ కష్టంగా మార్చారని,రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని అన్నారు.విద్యుత్ చార్జీలు పెంచి రైతుల మీద పెనుబారం మోపాదని అన్నారు.రాష్ట్రంలో ఎక్కడ చూసినా రోడ్లు గుంతలమయమై పోయాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వ్యక్తిగత కార్యదర్శి మురళీధర్ రెడ్డి, వేములపాడు సర్పంచ్ బోయిన సుబ్బలక్ష్మమ్మ, తెలుగుదేశం నాయకులు బోయిన గుర్రప్ప, ప్రభాకర్, శ్రీనివాసులు,పెద్ద ఎత్తున తెలుగుదేశం కార్యకర్తల, పాల్గొన్నారు.

ముగిసిన రాష్ట్రస్థాయి రాతిదూలం పోటీలు

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల: మండలంలోని పిక్కిలికోట నాయన పల్లి గ్రామాల మధ్య వెలిసిన శ్రీ గుండు మల్లేశ్వర స్వామి క్షేత్రం నందు మహాశివరాత్రి పండుగ పురస్కరించుకుని రాష్ట్ర స్థాయి వృషభరాజములతో రాతిదూలం పోటీలు సోమవారం ముగిశాయి. ఆలయ కమిటీ చైర్మన్ అయినా జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పాలపళ్ల వృషభరాజములు,సోమవారం యు కేటగిరి వృషభరాజముల పోటీలను నిర్వహించారు. యు కేటగిరిలో 8 కాండ్ల వృషభరాజములు పోటీలలో పాల్గొన్నాయి. మొదటి, రెండవ బహుమతుల 40,30 వేల రూపాయలను కడప జిల్లా మైదుకూరు కు చెందిన కర్ర వెంకటేష్ యాదవ్ వృషభములు, మైదుకూరు మండలం పోతిరెడ్డి పల్లెకు చెందిన మూలే సూరారెడ్డి వృషభములు సమాన దూరం లాగడంతో రెండు బహుమతులను కైవసం చేసుకున్నాయి. మూడవ బహుమతి 20వేల రూపాయలను కడప జిల్లా వల్లూరు మండలం లింగాయపల్లి గ్రామానికి చెందిన పుల్లవుల సురేష్ యాదవ్ వృషభములు, నాలుగవ బహుమతి అనంతపురం జిల్లా యాడికి మండలం దైవాలమడుగు గ్రామానికి చెందిన సూర్యనారాయణ రెడ్డి వృషభం, కడప జిల్లా మైలవరం మండలం చిన్న కోమెర్ల గ్రామానికి చెందిన కేఎస్ శ్రేయాన్స్ రెడ్డి వృషభం సంయుక్త వృషభములు గెలిచాయి. ఐదవ బహుమతి 5000 రూపాయలను సత్యసాయి జిల్లా చిన్న కొత్తపల్లి మండలం పుల్లేటి పల్లి గ్రామానికి చెందిన బి భాస్కర్ రెడ్డి వృషభం, అనంతపురం జిల్లా పెద్దవడుగూరు కు చెందిన ఈశ్వర ప్రసాద్ వృషభములు కంబైన్డ్ గా విజేతగా నిలిచాయి.గెలుపొందిన వృషభరాజముల యజమానులకు బహుమతులను ఎర్రబోతుల పాపిరెడ్డి,మాజీ జెడ్పీటిసి ఉదయ భాస్కర్ రెడ్డి, మండల కన్వీనర్ అంబటి గురువిరెడ్డి, వైస్ ఎంపీపీ కృష్ణారెడ్డి, అందించారు.

వేతనం పడాలంటే లింకు తప్పనిసరి

విశాలాంధ్ర-రుద్రవరం : ఉపాధి హామీ పథకంలో పనులు చేస్తున్న కూలీలకు వేతనం పడాలంటే తప్పనిసరిగా వారి బ్యాంకు అకౌంట్ కు ఆధార్ నంబరు ను లింకు చేయించుకోవాలని ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ఉపాధి మేటీలతో సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మేటీలనుద్దేశించి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో పనులు చేసుకునే వారు తప్పనిసరిగా జాబ్ కార్డు కలిగి వారి బ్యాంకు అకౌంటుకు వారి ఆధార్ నెంబర్ ను తప్పనిసరిగా లింకు చేయించుకుంటేనే వారి పనికి వేతనం పడుతుందని లేనిపక్షంలో వేతనం పడదన్నారు. ఉపాధి హామీలో ఉపాధి పనులను చేసుకుంటున్న 954 మందికి వారి బ్యాంకు అకౌంటుకు, వారి ఆధార్ లింకు చేయించుకోలేదని అన్నారు. వీరంతా మూడు రోజుల వ్యవధిలో బ్యాంకు అకౌంట్ కు తమ ఆధార్ నంబరును లింకు చేయించుకునేలా మేటీలు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో ఏ పీ ఓ ప్రతాప్, ఈసి సుబ్బన్న, ఫిల్డ్ అసిస్టెంట్లు, పలువురు మేటీలు పాల్గొన్నారు.

యాగంటిలో నేత్రపర్వంగా రథోత్సవం

విశాలాంధ్ర-బనగానపల్లె: మాహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బనగానపల్లె మండలంలోని యాగంటి ఉమామహేశ్వర స్వామి

ఉత్సవవిగ్రహాల రథోత్సవం సోమవారం సాయంత్రం వైభవంగా నిర్వహించారు. బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తేరు ఉత్సవంలో పాల్గొని వివిధ రథోత్సవా క్రతువుల్లో పాల్గొని పూజలు నిర్వహించి రథాన్ని లాగారు. ఈ కార్యక్రమంలో రథశాల వద్ద ఆలయ ఈవో చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, వైకాపా నాయకులు కాటసాని తిరుపాలరెడ్డి, మల్కిరెడ్డి దస్తగిరెడ్డి, గుండం శేషిరెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ దోనపాటి యాగంటి రెడ్డి, పాతపాడు వెంకటేశ్వరరెడ్డి, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వర రెడ్డి, బండి బ్రహ్మానందరెడ్డి, ప్రత్యేకాధికారి హరిచంద్రారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, కిషోర్ శర్మల, సత్యనారాయణ శర్మ, రాఘవేంద్ర శర్మల ఆధ్వర్యంలో రథాంగ దేవతాపూజ, రథాంగ దేవతా హెూమం, బలినమర్పణ క్రతువులు నిర్వహించారు. రథంపై అధిష్టింపజేసి సాత్విక బలిగా కొబ్బరి, గుమ్మడి కాయలను సమర్పించారు. అనంతరం ఓంకార ధ్వనుల మధ్య భక్తులు రథాన్ని ముందుకు లాగారు. రథోత్సవం ముందు నిర్వహించిన పలు నందికోలోలం, చెక్కభజన కార్యక్రమాలు అలరించాయి. పెద్ద సంఖ్యలో భక్తులు ఈ రథ సేవలో పాల్గొన్నారు.

బండలాగుడు పోటీలను ప్రారంభించిన చైర్మన్

విశాలాంధ్ర- నందికొట్కూరు : మండల పరిధిలోని కొత్త బిజినవేముల

గ్రామంలో వెలసిన శ్రీ కాశి మౌళేశ్వర స్వామి తిరుణాల సందర్భంగా సోమవారం అంతర్రాష్ట్ర బండలాగుడు పోటీలను గ్రామ సర్పంచ్ రవి యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి ఈ బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున కదిలి రావడం జరిగింది. ప్రజల కేరింతల మధ్య నువ్వా నేనా అనే రీతిలో బండలాగుడు పోటీలు హెూరాహెూరీగా కొనసాగాయి. అనంతరం చైర్మన్ ను గ్రామ కమిటీ ఆధ్వర్యంలో శాలువతో సత్కరించడం జరిగింది. నంద్యాల జిల్లా షాప్ కోఆర్డినేటర్ స్వామి దాసు గారి రవికుమార్, నంది జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీకాంత్, ఎంపీపీ మురళి కృష్ణారెడ్డి, ఎస్సై ఎన్వి రమణ, కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ గఫార్, వైసీపీ నాయకులు ఓంకార్ రెడ్డి, పబ్బతి రవి, గ్రామ రైతు సంఘం నాయకులు, దేవాలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ కూలీ మృతి

విశాలాంధ్ర- వెలుగోడు : వెలుగోడు పట్టణానికి చెందిన బెనికి ఉమా శంకర్ అనే ఉపాధిహామీ కూలీ సోమవారం మృతి చెందినట్లు ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు తెలిపారు. పట్టణానికి సమీపంలో గల పంట కాల్వ మరమ్మతు పనులు ఉపాధిహామీ కూలీలు చేస్తున్నారు. పనులు చేస్తుండగా ఉమాశంకర్ అనే కూలీ కడుపు నొప్పి తో అస్వస్థతకు గురి కావడంతో స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించుకుని , మెరుగైన వైద్యం కోసం కర్నూలు తరలిస్తుండగా, మార్గ మధ్యం లో మృతి చెందినట్లు ఫీల్డ్ అసిస్టెంట్ తెలిపారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ: ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను తహశీల్దార్ రవికుమార్ సోమవారం పరిశీలించారు. తాగునీరు, విద్యుత్, మౌలిక సదుపాయాలను ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు మహమ్మద్ రఫిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 13వ తేదీన ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయన్నారు. మండలంలో 699 మంది ఓటర్లు ఉండగా పట్టభద్రులు 676, ఉపాధ్యాయులు 23 మంది ఉన్నారన్నారు. వీరి కోసం పాఠశాల వేర్వేరుగా రెండు పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వో రవి ప్రసాద్, కంప్యూటర్ ఆపరేటర్ దస్తగిరిలు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలల విలీనాన్ని ఆపాలి

విశాలాంధ్ర - బనగానపల్లి : ప్రాథమిక పాఠశాలలను విలీనం చేసే ప్రక్రియను వెంటనే ఆపాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బి. మాధవ స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ పేద పిల్లలను బడుగు బలహీన వర్గాల పిల్లలను విద్యకు దూరం చేసే ప్రాథమిక పాఠశాలల విలీన ప్రక్రియను వెంటనే ఆపాలన్నారు. ఒకటి నుంచి ఐదు తరగతులు విడదీయడం తల్లి నుండి బిడ్డను వేరు చేయడమేనని కనుక ఇప్పటికే 30 వేల పాఠశాలలు విలీనం పేరుతో విడగొట్టి అనేకమంది విద్యార్థులను విద్యకు దూరం చేశారన్నారు. భవిష్యత్తులో నిరక్షరాస్య ఆంధ్రప్రదేశ్ గా మారుతుందని వెంటనే ఆ నిర్ణయాన్ని ఆపి విలీనాన్ని విరమించుకోవాలని కోరారు.

ఉగాది నాటికి గృహప్రవేశాలు

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ: ఉగాది నాటికి మండలంలో 62 ఇళ్లల్లో గృహప్రవేశాలు జరగాలనేది లక్ష్యమని హౌసింగ్ ఏఈ నాగరాజు తెలిపారు. సోమవారం స్థానిక హౌసింగ్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అల్లూరు సచివాలయం పరిధిలో 8, బోడెమ్మనూరు 12, మాయలూరు 12, సుద్దమల్ల 14, తుడుమలదిన్నె 7 హరివరం 9 ఇళ్లు నిర్మాణాలు తుది దశకు చేరుకున్నాయన్నారు. లబ్ధిదారులు మార్చి 20వ తేదీలోగా పూర్తిచేసేలా చర్యలు తీసుకున్నట్లు ఏఈ స్పష్టం చేశారు.

వైసిపి నాయకులకు అండగా ఉంటా

విశాలాంధ్ర -ఆత్మకూరు టౌన్ : 11వ వార్డులో వైసీపీ సోషల్ మీడియా ఫిరోజ్ తండ్రి 20 రోజుల క్రితం స్వర్గీయులు కావడం జరిగింది. శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యేశిల్పా చక్రపాణి రెడ్డి ఫిరోజ్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వీరి వెంట ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, ఉన్నారు. శిల్పా చక్రపాణి రెడ్డి కప్పలకుంట లోని అబుబకర్ పెళ్లికి అందుబాటులో లేని కారణం వల్ల తన పెళ్లికి హాజరుకానందున ఎమ్మెల్యే అబుబకర్ ఇంటికి వెళ్లి వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తారకరత్నాకు అశ్రునివాళి

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని తెదేపా మైనారిటీ నాయకులు

కొలిమి ఉసేన్ వలి ఆధ్వర్యంలో తారకరత్నాకు అశ్రునివాళి తెలిపారు. పట్టణంలోని పాత బస్టాండు ఆవరణలో తారకరత్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తారకరత్న తెదేపా కోసం చేసిన సేవలు మరువలేవని తెలియజేశారు. కార్యక్రమంలో తెదేపా నంద్యాల బీసీసెల్ స్పోక్ పర్సన్ సల్లానాగరాజు, టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తినరసింహులు, తెదేపా నాయకులు కొలిమిషరీఫ్, హనీఫ్, మౌలాలి, కొలిమి సోనూ, రమేష్, ఓబులేసు, జెట్టి నాగరాజు, బషీర్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, మంగళవారం 21, ఫిబ్రవరి 2023

పాఠశాలల మూసివేత వ్యవస్థకు మంచిది కాదు

విశాలాంధ్ర -ఎమ్మిగనూరు : రాష్ట్రంలో 10మంది లోపు పిల్లలు ఉన్న పాఠశాలలను సమీప పాఠశాలల్లో విలీనం చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం మంచిది కాదని దీనివలన గ్రామీణ ప్రాంతాలలో పాఠశాలలు కనుమరుగయి బడుగు బలహీన అనగారిన పేదవారికి విద్య దూరమయ్యే అవకాశం ఉందని ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి టికే జనార్ధన ప్రభుత్వానికి హితవు పలికారు. ఎస్టియు రాష్ట్ర కౌన్సిలర్ బసవరాజు అధ్యక్షతన స్థానిక రాష్ట్రోపాధ్యాయ సంఘం భవన్ నందు జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం నూతన జాతీయ విద్యా విధానం పేరుతో ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్నత పాఠశాలలకు 1 కిలోమీటర్ లోపు ఉన్న 4250 పాఠశాలల్లోని 3,4,5 తరగతులను సమీప ఉన్నత పాఠశాలకు విలీనం చేసిందని. ఈ విలీనాన్ని రాష్ట్రవ్యాప్తంగా తల్లిదండ్రుల కమిటీలు, విద్యార్థి సంఘాలు వ్యతిరేకించినప్పటికిని బలవంతంగా ప్రభుత్వం విద్యా వ్యవస్థ పై పాఠశాలల విలీనాన్ని రుద్దిందని దీనివల్ల బడి మానే పిల్లల సంఖ్య పెరిగిందని, ఇప్పుడు 10 మందిలోపు ఉన్న ప్రాథమిక పాఠశాలలను మూసివేసి సమీప పాఠశాలకు విలీన చేయు ప్రక్రియ మొదలుపెట్టిందని దీనివలన 2500 ప్రాథమిక పాఠశాలలు గ్రామీణ ప్రాంతాలలో కనుమరుగవుతాయని ప్రభుత్వం చేపట్టిన ఈ పాఠశాలల విలీన ప్రక్రియ రాష్ట్రంలోని గ్రామీణ పేద విద్యార్థులకు చదువు అందించే విధంగా లేదని వారికి పాఠశాలలను దూరం చేసి తద్వారా చదువును దూరం చేసే విధంగా ఉందని దీని వలన పేద పిల్లలు బడులు మానివేసి విద్యకు దూరమవుతారని ఇది విద్యా వ్యవస్థ లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తిరుగామి చర్య అని దీనిని రాష్ట్రోపాధ్యాయ సంఘం తీవ్రంగా ఖండిస్తుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ పాఠశాలల విలీన ప్రక్రియ ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేస్తుందని కావున వెంటనే ఈ ప్రాథమిక పాఠశాల విలీన ప్రక్రియను ఆపువేసి సిఎం జగన్ తన పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ఉపాధ్యాయ నియామకపు డీఎస్సీ ని ప్రకటించి కొత్త ఉపాధ్యాయ నియమాకాలు చేపట్టి విద్యా వ్యవస్థను బలోపేతం చేసి పేదలకు విద్యను మరింత చేరువ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాలు దాటినప్పటికిని రాష్ట్రంలోని సుమారు 19 లక్షల ఉపాధ్యాయ, ఉద్యోగ ,కార్మికుల కు ఎటువంటి ఆర్థికపరమైన సదుపాయం కల్పించలేదని కావున 2022 నందలి 2 డిఏలు 2023 జనవరి డీఏను కలిపి మొత్తం 3 డిఏలను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వెంటనే చెల్లించాలని, ఉద్యోగులకు రావలసిన 11వ పిఆర్సి బకాయిలు సుమారు 2 వేల కోట్లు వెంటనే చెల్లించాలని, 11 పిఆర్సి రికమండేషన్స్ ప్రకారము కెజిబివి పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు (కనీస వేతన చట్టం) అమలు చేయాలని,సిఎం జగన్ తన పాదయాత్రలో అధికారంలోకి వచ్చిన వెంటనే వారం రోజుల్లో రాష్ట్రంలో సిపిఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చారని, తను ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో వెంటనే సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ (పాత పెన్షన్ విధానం) విధానాన్ని అమలు చేయాలని దేశంలోని సిపిఎస్ రద్దుకు ఎటువంటి హామీ ఇవ్వని రాజస్థాన్, చతిస్గడ్ పంజాబ్, జార?ండ్ వంటి రాష్ట్రాలు సిపిఎస్ రద్దు చేసి వారి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఓపిఎస్ (పాత పెన్షన్ విధానం) అమలు చేస్తున్నారని కావున ముఖ్యమంత్రి గారు మన రాష్ట్రంలో కూడా వెంటనే సిపిఎస్ రద్దు చేయాలని లేనిపక్షంలో రాష్ట్రంలో సిపిఎస్ రద్దుకై రాష్ట్రోపాధ్యాయ సంఘం పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు ,ప్రసన్నరాజు, చంద్రశేఖర్ ,ఈశ్వరప్ప ,రామచంద్ర , పాల్గొన్నారు.

ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవము

విశాలాంధ్ర -కర్నూలు లీగల్ :రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి వారి క్యాలెండర్ కార్యకలాపాలు ప్రకారం సుమవారం ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవము సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సి హెచ్ వెంకట నాగ శ్రీనివాసరావు డిస్ట్రిక్ట్ జైలు , మహిళా జైలు యందు పేదలు మరియు అణగారిన వర్గాల అభ్యున్నతి, పథకాలు ,పేదలకు ప్రయోజనాలు మొదలైన వాటి గురించి ఖైదీలకు అవగాహన కల్పించారు. ఖైదీలను కలిసి వారి వసతుల గురించి తెలుకున్నారు. ఈ కార్యక్రమములో జిల్లా కారాగార అధికారులు మరియు మహిళా కారాగార అధికారులు పాల్గొన్నారు.

నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం

విశాలాంధ్ర-ఆదోని రూరల్ : పశ్చిమ ప్రాంత ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి,పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజ్ 22న అనంతపురం నగరంలో ఎమ్మెల్సీ అభ్యర్థులుగా నామినేషన్ వేయడం జరుగుతుందని ఎస్టీయూ, యూటీఎఫ్,ప్రజా సంఘాలు, మద్దతుదారులు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎస్టియు సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, లోక్య నాయక్,నాగరాజు, రవి,ఎస్టియు రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ వీరచంద్ర యాదవ్ సోమవారం విలేకరుల సమక్షంలో పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు,ఉద్యోగులు,నిరుద్యోగుల పట్ల నిత్యం పోరాటాలు చేసే ఉద్యమకారులను ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అధికార పార్టీ దుర్వినియోగానికి పాల్పడుతూ ఆర్జెడి ప్రతాపరెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు కోసం చేస్తున్న ప్రచారాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని తెలియజేశారు. వైసిపి నియంత వైఖరితో ప్రజాపాలన సాగిస్తుందని, అర్హత లేని వారిని కూడా ఓట్లకు నమోదు చేసుకోవడం దారుణమన్నారు. వైసిపి పాల్పడుతున్న దౌర్జన్య పాలనను ప్రజలు,మేధావులు, విద్యావంతులు,ఉద్యోగులు, కార్మికులు,కర్షకులు గమనిస్తూనే ఉన్నారని గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

రైల్వే గేటు కష్టాలు

విశాలాంధ్ర-కోసిగి : గ్రామ సమీపాన ఉన్న రైల్వే గేటు కష్టాలు మండల ప్రజలకు రోజురోజు పెరిగిపోతున్నాయి. గ్రామం మధ్యలో ఈ గేటు ఉండడంతో ఈ గేటు గుండా దాదాపు 50 గ్రామాలతో పాటు కర్ణాటక కు వెళ్లడానికి ఇదో ప్రధాన రహదారి , అదేవిధంగా ఉరుకుంద ఈరన్న , కౌతాళం ఖాదర్ లింగ పవిత్ర పుణ్యక్షేత్రాలకు వెళ్లడానికి భక్తులు కోసిగి మీదుగా కర్ణాటక , మహారాష్ట్ర , నుంచి ఈ రైల్వే గేటు దాటి వెళ్లాల్సిన పరిస్థితి ఉండడంతో నిత్యం రైళ్ల రాకపోకలతో ప్రతి 10 నిమిషాలకు ఒకసారి రైల్వే గేటు పడడంతో వాహనదారులతో పాటు కాలీ నడకన వెళ్లేవారు , భక్తులు సైతం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సోమవారం అమావాస్య కావడంతో వేలాది వాహనాలు రావడం ప్రతి రోజు పదుల సంఖ్యలో గేటు పడటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం , ఎండాకాలం అయితే వాహనదారుల అవస్థలు చెప్పనక్కర్లేదు. రైల్వే అధికారులు స్పందించి అండర్ గ్రౌండ్ రోడ్డు లేదా రైల్వే బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

డాబా దగ్ధం

విశాలాంధ్ర-దేవనకొండ : టర్నింగ్ సమీపంలో హెచ్పి ప్రెటోల్ దుకాణం ఎదురుగా వున్న డాబా అగ్నిప్రమాదం లో పూర్తి కాలిపోవడం జరిగింది. మద్యాహ్నం వేళ పొలం గట్లకు తెలి యని వ్యక్తులు నిప్పంటించడంతో సమీపన వున్న డాబా కు మంటలు వ్యాపించాయి. అమావాస్య అయినందునా డాబా బంద్ చేయడంతో ఏవ్వరు లేకపో వడంతో ప్రమాదంలో డాబా మొత్తం కాలిపోయింది.ప్రమాదం వల్ల దాదా పు రూ.3 లక్షల నష్టం వాట్టిల్లిన్నట్లు బాదితుడు మహ్మమద్ రఫి వాపోయాడు.

దీర్ఘకాలిక వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - క్రిష్ణగిరి : షుగర్, గుండె, కిడ్నీ, దీర్ఘకాలిక వ్యాధుల పట్ల

అప్రమత్తంగా ఉండాలని వ్యాధి నిరోధకాల అధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం క్రిష్ణగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న తోగార్చేడు గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ సలహా మేరకు షుగర్ వ్యాధిగ్రస్తులు తప్పనిసరిగా ప్రతి రోజు మందులు వేసుకోవాల న్నారు. షుగర్ వ్యాధి లక్షణాలు దాహం , ఆకలి, అధిక మూత్రం, కాళ్లు చేతులు తిమ్మిర్లు ఉంటాయన్నారు. ఈ లక్షణాలున్న వాళ్ళు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకుని మందులు వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణగిరి మెడికల్ అధికారి మహేశ్వర ప్రసాద్ ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, రోగులు తదితరులు పాల్గొన్నారు.

22న ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినేషన్

విశాలాంధ్ర - కర్నూలు : పశ్చిమ రాయలసీమ నియోజకవర్గ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేయుచున్న ఉద్యమ నాయకులు,నిరంతర శ్రామికులు క్రత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజులు 22 బుధవారం ఉదయం 10 గంటలకు అనంతపురంలోని కలెక్టర్ కార్యాలయం నందు నామినేషన్ కార్యక్రమం జరుగునని సలామ్ ఖాన్ ఎస్టీయూ భవన్లో జరిన ముఖ్య నాయకుల సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రకటనలో తెలిపారు.కర్నూలు జిల్లా నుండి ఇరువురి అభ్యరులను బలపరుస్తున్న ఉపాధ్యాయ, అధ్యాపక,విద్యార్థి,యువజన, ప్రజా సంఘాల నాయకులు ఎస్టీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,జిల్లా కార్యవర్గ సభ్యులు, కౌన్సిలర్ లు,అన్ని మండల/పురపాలక/నగర పాలక అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు,పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు, ఉపాద్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

పప్పు శనగకు కనీస మద్దతు ధర కల్పించాలి

విశాలాంధ్ర- పత్తికొండ: పప్పు శనగకు కనీస మద్దతు ధర కల్పించాలని

ఏపీ రైతు సంఘం తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు కారన్న, పెద్ద ఈరన్న లు డిమాండ్ చేశారు. సోమవారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ విష్ణు ప్రసాద్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది రబీసీజన్ లో సాగు చేసిన పప్పు శనగ పంటకు గిట్టుబాటు ధర లభించక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.పంట పెట్టుబడి కి పెట్టిన ఖర్చు లు కూడా రాకపోవడంతో రైతులు అప్పులపాలై పోతున్నారని, ప్రభుత్వం తక్షణమే స్పందించి పప్పు శనగ పంట ను రైతు భరోసా కేంద్రాల ద్వారా క్వింటానికి పదివేల రూపాయలు చొప్పున కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గురుదాస్, రైతు సంఘం నాయకులు మద్దిలేటి, ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు నెట్టికంటయ్య, రంగన్న, రామచంద్ర పాల్గొన్నారు.

ఆర్‌జెడి ప్రతాపరెడ్డిని సస్పెండ్ చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు :మార్చిలో జరగబోయే పశ్చిమ రాయలసీమ శాసనమండలి ఎన్నికల్లో అధికార పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తున్న ఆర్ జె డి ప్రతాప్ రెడ్డిని తక్షణమే విధుల నుంచి తొలగించి,తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష, కార్యదర్శులు బి.వెంకటేష్, జి.మునిస్వామి లు డిమాండ్ చేశారు.సోమవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డిఆర్ఓ నాగేశ్వరరావు గారికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాసనమండలి ఎన్నికల్లో అధికార పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తున్న ఆర్ జె డి ప్రతాప్ రెడ్డిని తక్షణమే విధుల నుంచి తొలగించి,తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. రాజ్యాంగ బద్ధంగా, ప్రజాస్వామ్య పద్ధతిల్లో సజావుగా జరగాల్సిన ఎన్నికలను అధికార వైసీపీ పార్టీ అండతో ఓటర్ల ను భయభ్రాంతులకు గురిచేసి, అనేక తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆవేదన వ్యక్తంచేశారు. పదోవ తరగతి పరీక్షల పేరుతో డివిజన్ స్థాయిలో యంఈఓ,హెచ్ యం లను రహస్య సమావేశాలు ఏర్పాటు చేసి వైకాపా అభ్యర్థి కి ప్రచారం చేస్తున్నాడని,అంతేకాకుండా గిఫ్ట బాక్స్ లు తదితర తాయిలాలను అందజేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. కావున ఇప్పటికైనా రాష్ట్ర ఎన్నికల సంఘం జోక్యం చేసుకొని తక్షణమే సస్పెండ్ చేసి,ఎన్నికలు సజావుగా జరిగేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.వినతిపత్రం సమర్పించిన వారి లో ఏఐఎస్ఎఫ్ నగర ఉపాధ్యక్షుడు విజయ్,నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు : ఎంఎల్సీ ఎన్నికల్లో ఆర్.జే.డీ ప్రతాపరెడ్డి అధికార పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తూ రాయలసలు పట్టబధ్రుల - ఉపాధ్యయ ఎన్నికల్లో భాగంగా ఆదోని జోతిర్మయ కళాశాలలోన 10వ తరగతి పరిక్షల అవగాహన పేరుతో సమావేశం నిర్వహించి ఎంఎల్సీ ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్తులను గెలుపు కోసం ప్రచారం నిర్వహించడం ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికలు నిర్వహించాల్సిన అధికార్లు అధికార పార్టీకి కొమ్ము కాస్తున్న ఆర్.జే.డి ప్రతాపరెడ్డిని తక్షణమే సస్పెండ్ చేయాలని సిపిఐ ఆద్వర్యంలో తహిశీల్దార్ జయన్న కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్నగౌడ్ ఏఐకెఎస్ జిల్లా సహాయకార్యదర్శి సత్యన్న, సిపిఐ పట్టణ సహాయకార్యదర్శి బాలరాజ్‌లు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల నియమ నిబందనలకు తూట్లు పొడుస్తూ, బోగస్ ఓట్లు నమోద చేస్తూ, ప్రశ్నించే గొంతుకలను అరెస్ట్ చేస్తున్న ప్రభుత్వానికి ఎంఎల్సీ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని సిపిఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులపై పెట్టిన కేసులను ఎత్తి వేయాలని, చేషరతుగా 9 మందిని విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. సిపిఐ మండల కార్యదర్శి చిన్నాన్న, సిపిఐ పార్టీ ప్రధాన సంఘాల నాయకులు తిమ్మగురుడు, రాజీవ్, జబ్బర్, వీరేష్, ఖాజ, మాదవ్, సుంకన్న, మల్లికార్జున గౌడ్, విరేష్, చిన్న రామాంజి, నారాయణ, వీరేంద్ర, మల్లి, శంకర్, వెంకటేష్ పెద్ద రామాంజి, నరసింపులు పాల్గొన్నారు.

26న అమరావతి జేఏసీ కార్యచరణ

విశాలాంధ్ర బ్యూరో -కర్నూలు :ఈనెల 26న అమరావతి జేఏసీ ఆద్వర్యంలో విజయవాడలో జరిగే సమావేశంలో రాష్ట్రంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమ కార్యచరణ నిర్ణయించడం జరుగుతుందని అమరావతి జేఏసీ కర్నూలు జిల్లా చైర్మెన్ గిరీధర్‌రెడ్డి , ప్రదాన కార్యదర్శి క్రిష్ణలు తెలిపారు. సోమవారం రెవిన్యూ భవన్‌లో ఏపీఅమరావతిజేఏపీ ఆద్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరం అయినా 11 పీఆర్‌సీని అమలు చేయడం మనసు రావడం లేదన్నారు.పీఆర్‌సీ వచ్చే జీతాలు పెరుగుతాయని ఉద్యోగులు ఆశిస్తారని కానీ ఇది విచిత్రమైన పీఆర్‌సీ అని జీతాలు తగ్గాయన్నారు.11 పీఆర్‌సీని ఎవురూ అంగీకరించడం లేదన్నారు. పీఆర్‌సీ అమలుపై ప్రభుత్వంకు చిత్తశుద్ధి లేదన్నారు.ఈనెల 13న కర్నూలులో జరిగిన ఏపీ అమరావతి జేఏసీ మహాసభల్లో తీసుకున్న అనేక తీర్మాణాలను సుమారు 50 పేజీల నోట్‌ను 17వ తేది ప్రభుత్వ సీఎస్ జవహర్‌రెడ్డిని కలసి ఇవ్వడం జరిగి ందన్నారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారన్నారు.ప్రభుత్వం

ఉద్యోగుకలు న్యాయం చేయాలని కోరుతున్నా ని, పిల్లల వివాహాలకు రావలసిన డబ్బులు కూడా ప్రభుత్వం ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. ఉద్యోగుల జీతాలు, వారికి రావలసిన బెనిఫిట్‌ల గురించి ప్రభుత్వంను అనేకసార్లు కోరినా నేటి వరకు ఎటువంటి సానుకూలమైన సమాచారం లేదన్నారు. దీనిపై ఈనెల 26న అమరావతి జేఏసీ సమావేశంలో మరోసారి చర్చించి ఉద్యమ కార్యచరణ నిర్వహిస్తామన్నారు.ఈ సమావేశంలో శంకర్‌నాయక్, గిడ్డయ్య, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, రామనాయుడు, సురిబాబు, శోభ , ప్రతాప్, తదితరులు ఉన్నారు.

మృతి చెందిన గొర్రెలకు నష్టపరిహారం అందించాలి

విశాలాంధ్ర- కోడుమూరు: అనారోగ్యంతో మృతి చెందిన గొర్రెలకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం అందించాలని సిపిఐ మండల కార్యదర్శి బి రాజు కోరారు. సోమవారం మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన గొర్రెల పెంపకం దారుడు మస్తాన్ కు సంబంధించిన 22గొర్రెలు గ్రామ శివారులోని పంట పొలాల్లో అనారోగ్యంతో మృత్యువాత పడ్డాయి. విషయం తెలుసుకున్న సీపీ నాయకులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని గొర్రెల పెంపకం దారుడు మస్తాన్ కలిసి గొర్రెల మృతి పట్ల సానుభూతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ మస్తాన్ కు చెందిన 22 గొర్రెలు మృతి చెందాయని,ఇంకా 40గొర్రెలు అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గొర్రెల మీదనే ఆధారపడి బతుకుతున్న మస్తాన్ కు చెందిన గొర్రెలు ఒకేసారి పెద్దమొత్తంలో చనిపోవడంతో ఆయన బాధ వర్ణానితమన్నారు.ఇప్పటికే ఉపాధిలేక చాలామంది కూలీలు, రైతులు బ్రతకలేక దూర ప్రాంతాలకు వలస వెళ్తున్నారని, ఏదో జీవనోపాధి కింద గొర్రెలు పెంచుకుంటున్న మస్తాన్ ఇలాంటి పరిస్థితి ఎదుర్కోవడం కష్టతరమన్నారు. కాబట్టి ప్రభుత్వం తక్షణమే ఆపదలో ఉన్న మస్తాన్ కు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిఐటియు డివిజన్

కార్యదర్శి ఈరన్న గొర్ల సంఘం నాయకులు మద్దిలేటి తదితరులు కూడా రైతు మస్తాన్ కలుసుకొని సానుభూతి వ్యక్తం చేశారు.

గొర్రెల పరిశీలించిన జెడ్పిటిసి రఘునాథరెడ్డి : కాగా కృష్టాపురం గ్రామానికి చెందిన మస్తాన్ గొర్రెలు మృతి చెందిన విషయం తెలుసుకున్న జడ్పిటిసి రఘునాథరెడ్డి ఘటన స్థలానికి చేరుకుని మృతి చెందిన గొర్రెలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అలాగే పశువైద్యాధికారి రామ సుబ్బారెడ్డితో మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా మస్తాన్ కు నష్ట పరిహారం అందేలా చూడాలని కోరారు.

పేదలకు తక్కువ ఖర్చుతో వైద్యం అందిస్తాం

విశాలాంధ్ర - ఆదోని : పట్టణంలో ఉన్నటువంటి పేదలందరికీ తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యాన్ని అందించడమే గులున్నావలి ట్రస్టు యొక్క ముఖ్య లక్ష్యమని ట్రస్టు అధ్యక్షుడు మజహర్ అహ్మద్ అన్నారు. సోమవారం స్థానిక గులున్నావలి ట్రస్ట్ ప్రాంగణంలో నూతనంగా ట్రస్టు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ట్రస్టు అధ్యక్షుడిగా మజహర్ అహ్మద్ నిజామి, ఉపాధ్యక్షులుగా మస్తాన్ నిజామి, సయ్యద్ నఫీజ్ భాష, కార్యదర్శిగా మేస్త్రి గుల్జార్ అహ్మద్, సహాయ కార్యదర్శిగా కేకేబి ఖాదర్బాషా, ట్రెజరర్ గా ఫిరోజ్, లీగల్ అడ్వైజర్ గా అబ్దుల్ రషీద్, పాండు రంగయ్య శెట్టి, బసవరాజ్ స్వామి, ఖలీద్ లతో పాటు మరి కొంతమందిని సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్టు అధ్యక్షుడు మజహర్ అహ్మద్ మాట్లాడుతూ 2013 నుండి ట్రస్టు ఆధ్వర్యంలో పట్టణంలో పేదలందరికీ మెరుగైన వైద్యాన్ని రూ.10లకే అందిస్తున్నామని, రానున్న కాలంలో అన్ని రకాల వైద్యాన్ని ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చి తక్కువ ఖర్చులోనే వారికి వైద్యం అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన వైద్యులు అందుబాటులో ఉంటారని ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యం అందిస్తామని, అవకాశాన్ని కల్పించిన ట్రస్టు చైర్మన్ అండ్ ఫౌండర్ సయ్యద్ నబీపీర్ సాహెబ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదోని ఖాజీ అల్తాఫ్హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

ఎప్పుడు కూలిపోతుందో?

విశాలాంధ్ర-హొళగుంద : హొళగుంద వద్ద ప్రవహించే ఎల్ఎల్సీ కాల్వపై 1956లో బ్రిడ్జిని అధికారులు నిర్మించారు. ఇదే బ్రిడ్జిపై ప్రజలు కర్ణాటక రాష్ట్రానికి రాకపోకలు కొనసాగిస్తున్నారు. అప్పటి అధికారులు కాంట్రాక్టర్లు ఎంతో నాణ్యతతో నిర్మించిన బ్రిడ్జి ఇప్పటికీ భద్రంగా ఉన్నది అయితే భారీ వాహనాలు అధిక లోడుతో బ్రిడ్జిపై వెళ్లడంతో బ్రిడ్జ్ బీటలు వారిందని ప్రజలు ఆరోపించారు. బ్రిడ్జ్ కూలిపోతే ఆంధ్ర కర్ణాటక రాష్ట్రానికి రాకపోకలు పూర్తిగా స్తంభించిపోతాయని ప్రజలు వాపోయారు బీటలు వారిన బ్రిడ్జిపై ఎల్ఎల్సి అధికారులు భారీ మట్టిని వేయడం వల్ల తూకానికి బ్రిడ్జి ఎప్పుడు కూలిపోతుందోనని ప్రజలు భయాందోళన చెందారు ఎల్.ఎల్.సి కాలువ బ్రిడ్జి పైనుండి ప్రజలు రోజు అధిక సంఖ్యలో ప్రయాణిస్తున్నారు సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని కొత్త బ్రిడ్జి నిర్మించాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

ఉపాధి కూలీల మస్టర్లు పరిశీలన

విశాలాంధ్ర - హాలహర్వి : మండలం పరిధిలో ఉన్న గూళ్యంను, అర్ధగిరి హాలహర్వి గ్రామాలలో ఉపాధి కూలీల మాస్టర్లను ఏపీవో శ్రీనివాసులు పరిశీలించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మండలములో కరువు నివారించదానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి పని ప్రజలకు చాలా ముఖ్యమన్నారు.ఈ ఉపాధి పని వల్ల గ్రామంలో ప్రజలు వలసలు వెళ్లకుండా వీరికి ఎంతో ఉపయోగపడుతుంది .ఎక్కడ కూడా ఉపాధి పనిలో అవకతవకలు లేకుండా ఉపాధి పని కూలీలకు వారు కొలతల ప్రకారము పనిచేస్తే రోజుకు 250 రూపాయలు నేరుగా తమ ఖాతాలోకే నగదు జమ అవుతుందని ,అలాగే ఉపాధి కూలీలు ఏడు రోజుల నుండి 15 రోజుల్లోపు చేసిన పనికి కూలీ డబ్బులు వస్తాయన్నారు.ఉపాధి కూలీలు చేసిన పనికి కూలీలు రావని ఉపాధి పని మానుకొని వలసలు వెళ్లి అక్కడ చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఉన్న ఊరిలోనే ఉదయం 7 గంటల నుండి 10 గుంటలు లోపు వారికి ఇచ్చిన కొలత ప్రకారం పని చేస్తే వెంటనే తమ నగదు తమ ఖాతాలోకి వస్తాయని దీనికి ఎటువంటి అనుమానము లేదని ఏపీవో శ్రీనివాసులు తెలిపారు. తమ వెంట టెక్నికల్ అసిస్టెంట్ మల్లికార్జున నాయక్ ,అర్ధగిరి ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మి ,హాలహర్వి అసిస్టెంట్ భీమ లింగ, గూళ్యం ఫీల్డ్ అసిస్టెంట్ స్వామి ఉన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

విశాలాంధ్ర - కర్నూలు : మార్చి నెలలో జరిగే అసెంబ్లీ సమావేశాలలో అంగన్వాడి వర్కర్స్ కు సంబంధించి సెంటర్లకు సరిపోయేంత బడ్జెట్ పెంచి ఐసీడీఎస్ ను పరిరక్షించాలని ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జే లలితమ్మ, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మునెప్ప ,నగర ఉప ప్రధాన కార్యదర్శి టి రామాంజనేయులు ,రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్‌కి సుప్రీంకోర్టు జడ్జిమెంట్ గ్రాజ్యూటీ ఆంధ్రప్రదేశ్లో తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు .పక్క రాష్ట్రంలో ఇస్తున్నటువంటి వేతనం కంటే వెయ్యి రూపాయలు పెంచి ఇస్తామని సీఎం పాదయాత్రలో ప్రకటన చేశారని తెలిపారు..తెలంగాణలో వేతనాలు పెంచి సంవత్సరం దాటిపోయినప్పటికీ ఆంధ్రప్రదేశ్లో సీఎం ఇచ్చిన హామీని మరిచిపోయారన్నారు. ఈనెల 24వ తేదీ రాష్ట్రంలో ఐసీడీఎస్ కార్యాలయాల ముందు అంగన్వాడి వర్కర్స్ ఒకరోజు దీక్షను నిర్వహిస్తున్నామని సంబంధిత అధికారులకు వినతి పత్రాలు ఆర్డీడీ పద్మజ ,పీడీ వినతి పత్రాలు అందజేశారు.

కన్నుల పండుగగా రథోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-వెల్దుర్తి : మండల పరిధిలోని బ్రహ్మగుండం తిరుణాలలో సోమవారం బ్రహ్మేశ్వర స్వామి గంగాదేవి , గౌరీ దేవిల రథోత్సవ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. రథోత్సవానికి గ్రామ పెద్దరామిరెడ్డి ఈవో హనుమంతురావు ఆలయ కమిటీ చైర్మన్ బొమ్మన పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ యుగంధర్ ఎస్సై పి చంద్ర శేఖర్ రెడ్డి క్రిష్ణగిరి ఎస్సై ఎం చంద్రశేఖర్ రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత బస్సుల సౌకర్యం

విశాలాంధ్ర-వెల్దుర్తి : మండలం పరిధిలోని బ్రహ్మగుండంలో మహాశివరాత్రి సందర్భంగా తిరుణాల జరుగుతుంది. ఈ ఉత్సవాలలో సోమవారం బ్రహ్మేశ్వర స్వామి గంగాదేవి మరియు గౌరీ దేవి లకు రథోత్సవం లను తిలకించేందుకు వస్తున్న భక్తులకు ఆర్టీసీ బస్సులను వెల్దుర్తి నుండి బ్రహ్మగుండానికి వెల్దుర్తి మండల పాత్రికేయుల ఆధ్వర్యంలో ఒక బస్సు ,బొమ్మన రవి రెడ్డి ఒక బస్సు ,చెరుకులపాడు గ్రామానికి చెందిన బత్తిన ఎల్లప్ప ,బత్తిన ఎల్లయ్య జ్ఞాపకార్థముతో కుమారులు రాముడు లోకేష్ అధ్వారంలో రెండు బస్సులు ఏర్పాటు చేశారు .వెల్దుర్తికి చెందిన ఫస్ట్ లేజర్ షాపు వారు కిరాణం అంగడి అసోసియేషన్ వారు ఒక బస్సు మొత్తం ఆరు బస్సులను ప్రజలకు ఉచిత సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు.